ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 05-01-2026 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో దేశంలోనే అతిపెద్ద , సమగ్ర ఇన్లాండ్ ట్రౌట్ ఫిష్ ఫామ్ ను కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ఈరోజు ప్రారంభించారు.

2. రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని పటిష్టం చే యడం ద్వారా రైతులకు, సామాన్యులకు నాణ్యమైన సేవలం దించడమే తమ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

3. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సమర్ధవంత మైన సేవలు అందించడానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

4. **VB-G RAM G** యాక్ట్ - 2025ను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆక్షేపించారు.

**ఫిష్ ఫామ్ ప్రారంభం**

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో దేశంలోనే అతిపెద్ద, సమగ్ర ఇన్లాండ్ ట్రౌట్ ఫిష్ ఫామ్ ను కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ఈరోజు ప్రారంభించారు. స్మార్ట్ గ్రీన్ ఆక్వాకల్చర్ అనే స్టార్టప్ , సుమారు 50 కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ ప్రాజెక్టును నిర్మించింది. రీ-సర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ( RAS) అనే అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి, ఏడాదికి 1200 మెట్రిక్ టన్నుల చేపలను ఉత్పత్తి చేసేలా దీనిని రూపొందించారు. ఈ ప్రాజెక్టు వెనుక 31 ఏళ్ల యువ ఇంజనీర్ ఆదిత్య రిత్విక్ నర్రా అంకితభావం దాగి ఉందనీ ... కేంద్ర మంత్రి ప్రశంసించారు. యూరోపియన్ దేశాల్లో ఈ చేపలకు ఉన్న భారీ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, ఎగుమతులకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

**Sound byte ... మంత్రి రాజీవ్ రంజన్ సింగ్**

ఈ యూనిట్ తో దాదాపు 200 మందికి ఉపాధి లభిస్తుంది. అంతేకాకుండా, ఇక్కడ మైక్రోఆల్గే బయోరిఫైనరీ,స్కిల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు ఎస్.పి. సింగ్ బఘేల్, జార్జ్ కురియన్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

పిటిసి, హైదరాబాద్

**భట్టి విక్రమార్క**

రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని పటిష్టం చేస్తూ , రైతులకు, సామాన్యులకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వం ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో విద్యుత్ శాఖపై జరిగిన చర్చకు ఆయన సమాధానమిచ్చారు. గత ప్రభుత్వాల హయాంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తూనే, ఆధునిక సాంకేతికతతో విద్యుత్ శాఖను ప్రజల ముంగిటకు తీసుకెళ్తున్నామని వివరించారు.

డెస్క్

**పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సమర్ధవంతంగా , పారదర్శకంగా మెరుగైన సేవలు అందించడానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శాసన మండలిలో ఈరోజు సభ్యులు ఎ.వి. ఎన్ రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ వ్యవస్థతో అవినీతికి అడ్డుకట్ట పడుతుందన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. స్లాట్ బుకింగ్ విధానం తో రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమయం చాలా వరకు తగ్గిందని మంత్రి చెప్పారు.

**జీఎస్**

**అసెంబ్లీ – దామోదర రాజనరసింహ**

నాణ్యమైన విద్య అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం అని ముఖ్యమంత్రి పక్షాన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సంజీవ రెడ్డి , బాలునాయక్, దానం నాగేందర్ , రాజేష్ రెడ్డి , తదితరులు అడిగిన ప్రశ్నకు మంత్రి వివరణ ఇచ్చారు. సాంఘీక సంక్షేమ వసతి గృహాల పైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందన్నారు. 105 నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలను వచ్చే సంవత్సరాంతం నాటికి పూర్తి చేస్తామన్నారు.

...శంకర్/ PTC నాగర్‌కర్నూల్

**శాసన మండలి – పొన్నం ప్రభాకర్**

బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు నెల్లికంటి సత్యం , బండా ప్రకాశ్ , అంజిరెడ్డి తదితరులు శాసనమండలి ప్రశ్నోత్తరా సమయంలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. బీసీల సంక్షేమం కోసం గత ప్రభుత్వం బడ్జెట్ లో పెట్టిన మొత్తాలను ఖర్చు చేయలేక పోయిందని మంత్రి వివరించారు. బీసీల సమస్యలపై త్వరలోనే ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. విదేశీ విద్యా స్కాలర్ షిప్ లను , మెస్ ఛార్జీలను , కాసస్మోటిక్ ఛార్జీలను తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే పెంచడం జరిగిందన్నారు.

...శంకర్

**విచారణ**

పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టుపై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ ప్రభుత్వం తరుపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున మరో సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదనలు వినిపించారు. తమకు మధ్యంతర ఉపశమనం కల్పించాలని తెలంగాణ తరుపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల ఏ ఒక్క రాష్ట్రానికి నష్టం జరగదని ఏపి తరుపు న్యాయవాది ముకుల్ రోహత్గి వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 12కు వాయిదా వేసింది.

డెస్క్

**ఇంట్రో ... ఎనర్జీ**

దేశ అభివృద్ధి ప్రయాణంలో 2025వ సంవత్సరం కీలక మలుపుగా నిలిచింది. విధానాలు అమలులోకి వచ్చి ఉద్దేశ్యాలు, ఫలితాలుగా మారిన సంవత్సరంగా చెప్పుకోవచ్చు. ఈ యేడాది భారత ఇంధన రంగం సాధించిన ప్రగతిపై ఒక నివేదిక చూద్దాం...

**వాయిస్ కాస్ట్ ...**

2025లో భారతదేశ ఇంధన రంగం, విద్యుత్, అణుశక్తి, స్వచ్ఛ ఇంధన పరివర్తన, వ్యూహాత్మక రంగాలలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సంస్కరణలు ఆచరణలోకి వచ్చిన సంవత్సరంగా నిలిచింది. శాంతి బిల్లు ఆమోదంతో , భారతదేశం పౌర అణు రంగంలో దశాబ్దాలుగా ఉన్న స్తబ్దతకు ముగింపు పలికింది. ఈ సంస్కరణ లు భద్రత , జవాబుదారీతనం నిబంధనలను బలోపేతం చేస్తూనే, ప్రైవేట్ భాగస్వామ్యానికి మార్గం సుగమం చేసింది. 2047 నాటికి అణుశక్తి సామర్థ్యాన్ని పది రెట్లకు పైగా పెంచే ప్రణాళికతో భారత్ ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**బైట్ ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ**

దేశ విద్యుత్ రంగాన్ని బలోపేతం చేస్తూ , విద్యుత్ (సవరణ) బిల్లు , 2025 విద్యుత్ పంపిణీ , నెట్‌వర్క్ ఆధునీకరణ , ఆర్థిక క్రమశిక్షణలో పోటీకి ప్రాధాన్యత ఇస్తుంది. అదే సమయంలో పునరుత్పాదక ఇంధన రంగంలో, 2025 ప్రపంచ నాయకుడిగా భారతదేశం విశ్వసనీయతను బలోపేతం చేసింది. పెద్ద సోలార్ పార్కులు , విండ్ కారిడార్ల నుండి PM సూర్య ఘర్, PM-KUSUM పథకాల కింద రూఫ్‌టాప్ సోలార్ వరకు , క్లీన్ ఎనర్జీ విస్తరణ - ఇళ్ళు, పొలాలు, పరిశ్రమల వరకు చేరుకుంది. 2025 మధ్య నాటికి , భారత్ మొత్తం పునరుత్పాదక ఇంధనం సామర్థ్యంలో ప్రపంచవ్యాప్తంగా నాల్గవ స్థానంలో , పవన విద్యుత్ ఉత్పత్తిలో నాల్గవ స్థానంలో , సౌర విద్యుత్ ఉత్పత్తి లో మూడవ స్థానంలో నిలిచింది. ఈ విధంగా భారత్ - తన ఇంధన భద్రతను పెంచుకుంది . 2025లో ప్రపంచ క్లీన్ ఎనర్జీ రంగంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది.

NSD

**రాంచందర్ రావు**

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఉపాధి హామీతో పాటు జీవనోపాధిని మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో తీసుకొచ్చిన VB-G RAM G యాక్ట్ - 2025ను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆక్షేపించారు . ప్రజలు, రైతులు, కూలీల మారిన అవసరాలకు అనుగుణంగా తీసుకొచ్చిన ఈ చట్టంపై కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తోందని అన్నారు. ఈరోజు హైదరాబాద్ లో బిజెపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగానే గ్రామ స్వావలంబన , గ్రామ స్వాభిమానాన్ని బలోపేతం చేసే దిశలో తీసుకొచ్చిన ఈ చట్టం ద్వారా రామ రాజ్యం దిశగా అడుగు పడుతోందన్నారు.

జీఎస్

**వాతావరణం**

రాష్ట్రంలో  తూర్పు, ఆగ్నేయ దిశ నుంచి శీతల గాలులు వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఈరోజు, రేపు కొన్ని ప్రాంతాల్లో పొగమంచు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

పిఎన్

**తపాలా శాఖ సేవలు – సౌండ్ బైట్**

తపాలా శాఖ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని , ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ కే శివాజీ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా  ,  కోనరావుపేటలో సబ్ పోస్ట్ ఆఫీస్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ...

**సౌండ్ బైట్ ... పోస్టల్ సూపరింటెండెంట్ కే శివాజీ**

పిటిసి, సిరిసిల్ల

**పెద్దపల్లి ఎంపి**

పదవీ విరమణ పొందిన  సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను తాను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని ,  ప్రస్తుతం అందుతున్న అరకొర పెన్షన్ సరిపోవడం లేదని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. పెన్షన్‌ను 10  వేల రూపాయలకు పెంచాలనే డిమాండ్‌ను పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.

పిటిసి, పెద్దపల్లి

**నాగోబా జాతర ఏర్పాట్లు**

కేస్లాపూర్  లోని చారిత్రక నాగోబా దేవాలయంలో ఈనెల 18 నుంచి 25 వరకు నిర్వహించనున్న నాగోబా జాతరకు పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు  ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు.   ఈరోజు  ఆలయాన్ని  ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ తో కలిసి  ఆయన  సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.  అనంతరం జాతర ఏర్పాట్లపై సమీక్షించారు.   దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు నాగోబా జాతరకు

తరలివస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు.

**పిటిసి, నిర్మల్**

**జాతరకు ఆహ్వానం**

ఈనెల 28 నుంచి 31 వరకు జరగనున్న సమ్మక్క , సారలమ్మ మహా జాతరకు కుటుంబ సభ్యులతో హాజరు కావాల్సిందిగా మంత్రులు శ్రీధర్ బాబు , అడ్లూరి లక్ష్మణ కుమార్ లను ములుగు జిల్లా మంత్రి సీతక్క , వనదేవతల పూజారులు శాసనసభ ఆవరణలో కలిసి ఆహ్వానించారు. మంత్రులకు అమ్మ వార్ల జాతర ఆహ్వాన పత్రిక , బంగారం ప్రసాదాన్ని అందజేసారు.

జీఎస్

**కొండగట్టు గిరి ప్రదక్షిణ**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంతంలో భక్తులు గిరిప్రదక్షిణ చేయడానికి కావాల్సిన రోడ్డు మార్గ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అరుణాచలం, సింహాచలం తరహాలో కొండగట్టు గిరిప్రదక్షిణకు ప్రణాళిక సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని అన్నారు.

పిటిసి, జగిత్యాల

## YEAR ENDER-ENERGY SECTOR

The year 2025 stands as a defining chapter in India’s development journey. It saw policies translate into progress and intent into impact. Today, in this Special Series, ‘Year of Reforms’, we bring you India’s progress in the Energy Sector in 2025.

**VC-AKSHIT IN ENG/HIN**

India’s energy sector in 2025 marked a year when long-pending reforms across power, nuclear energy, clean transition, and strategic materials finally converged into execution. With the passage of the SHANTI Bill, India

ended a decades-long stagnation in civil nuclear sector. The reform opened the door to private participation while strengthening safety and accountability norms. Prime Minister Narendra Modi said that India is moving ahead with the plan to increase the nuclear energy capacity by more than 10 times, by 2047.

***BYTE- NARENDRA MODI***

In 2025, India's strategic shift on critical minerals through The National Critical Mineral Mission brought long-ignored vulnerabilities into sharp focus. Strengthening the power sector of the nation, the Electricity (Amendment) Bill, 2025 prioritises competition in power distribution, network modernisation, and financial discipline. Meanwhile in renewable energy, 2025 reinforced India's credibility as a global leader. From large solar parks and wind corridors to rooftop solar under PM Surya Ghar and farmer-focused PM-KUSUM schemes, clean energy expansion reached homes, farms, and industries alike. By mid-2025, India ranked fourth globally in total renewable capacity, fourth in wind, and third in solar. Non-fossil fuel sources now account for around 44 percent of installed power capacity, surpassing the 2030 target, and emissions intensity of GDP has fallen consistently. India enhanced its energy security and strengthen its position in the global clean energy sector in 2025. With Saumya Sharan, Akshit vedyan, Akashvani News, Delhi.

**CB/SAUMYA/AKSHIT/0338**